# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 29 | మార్చి | 2024 పేజీలు: 8


### సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే

# చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి



నల్లగొండ మార్చి 28(ప్రజాజ్యోతి): సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పి చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫోటోలు, రాజకీయ విద్వేషాలు రెచ్చగొ ట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం కే సులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన ..మిగతా 2లో



# వయో వృద్ధులందరూ హెూమ్ ఓటింగ్ విధానాన్ని ఉపయోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన వీడియో కాన్ఫరెన్స్ ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా వయో వృద్ధుల ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు**

నల్లగొండ మార్చి 28(ప్రజాజ్యోతి): లోక సభ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటు హక్కు ఉన్న వయో వృద్ధులందరూ హెూమ్ ఓటింగ్ విధానాన్ని ఉపయోగించుకోవాలని, తక్కిన వారు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా వయో వృద్ధుల ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు నిండిన వారికి హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, లోక్ సభ ఎన్నికలలో దానిని 85 సంవత్సరాలకు పెంచినట్లు తెలిపారు. అందువల్ల 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లందరు హెూం వోటింగ్ సౌకర్యం వినియోగించు కోవాలని, తక్కిన ..మిగతా 2లో

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ మార్చి 28(ప్రజాజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం నల్లగొండ పట్టణంతో పాటు కనగల్ మండలం ధర్వేశిపురంలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, కనగల్ మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలి

మూడు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2



## "కారు"కూతలు మానండి... కళ్ళు తెరిచి చూడండి

అమ్మ చనిపోయిందని ఆగామంతే... సేవా కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదేలే -ఎమ్మెల్యే బిఎల్ఆర్

2



### సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే

# చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

**మొదటి పేజీ తరువాయి...**




నియమావళి అమల్లో ఉన్నందున విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాద్యమా లను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# వయో వృద్ధులందరూ హొమ్ ఓటింగ్ విధానాన్ని ఉపయోగించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**



వయవృద్ధులందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని అన్నారు. ఇందుకుగాను పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ప్రత్యేకించి సహాయకులతో పాటు, వీల్ చైర్ , వైద్య సహాయం అవసరమైతే అందజేస్తామని స్పష్టం చేశారు. వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వేచి ఉండేందుకు గదులతో పాటు, టెంట్, ప్రాథమిక చికిత్స, అవసరమైన మందుల వంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తామని, అందువల్ల ఓటు హక్కు కలిగిన వయవృద్ధులైన ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ప్రతి ఎన్నికల్లో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినట్లుగానే లోక సభ ఎన్నికలలో సైతం ఓటు వేయాలని ఆమె పునరుద్ధరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్ మాట్లాడారు.....ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి డి. సక్కుబాయి, వయోవృద్ధుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున, సెక్రటరీ గొర్రె సుదర్శన్ రెడ్డి, మునగాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అంశాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులను 15 రోజుల్లో పురోగతి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 28(ప్రజాజ్యోతి): తహసిల్దారులు రెవిన్యూ అంశాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులను 15 రోజుల్లో పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె తహసిల్దార్లతో రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. 2023 -24 వానకాలం కష్టం మిల్లింగ్ రైసు (సి ఎం ఆర్) చెల్లింపు, యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, లోక సభ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, పివో, ఏపీఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల పెయింటింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆర్డీవోలు, తహసిల్దారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలి

**మూడు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**





సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 28 (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.గురువారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి లో ఉన్న ఇండియన్ సిమెంట్స్ సమావేశ మందిరంలో అంతర్రాష్ట్ర సరిహద్దు సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పల్నాడు జిల్లా అధికారులు తమ పూర్తి సహకారాన్ని అందించారని వారికి ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా లోక్సభ ఎన్నికలకు సూర్యాపేట జిల్లా అధికారులు కూడా తమ సహకారాన్ని అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ చెక్పోస్ట్లో 8 శాఖ అధికారులను విధులు నిర్వహిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి వాహనాలకు 360 డిగ్రీస్ కెమెరాలను అమర్చడం జరిగిందని దీనిని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నగదు, మద్యం, మత్తు,పదార్థాలు వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద నిఘాను పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకునే విధంగా వాట్సాప్ గ్రూపు ను ఏర్పాటు చేయడమే కాకుండా తెలిసిన సమాచారాన్ని వెంటనే వాట్సాప్ లో పెడితూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.రెండు జిల్లాల అధికారుల సహకారంతో గత ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించామని ఈ ఎన్నికల్లో కూడా పూర్తి సహకారం అందించాలన్నారు.జిల్లా ఎస్పీ రాహుల్ హేగ్డే మాట్లాడుతూ జిల్లాలో నాలుగు బోర్డర్స్ లలో చెక్ పోస్టు ఏర్పాటు చేయడమైనది,అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పరివేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎక్కడ కూడా ఫెర్రీకి పర్మిషన్ ఇవ్వడంలేదని అలాగే ప్రైవేట్ బోట్స్ ని కూడా నియంత్రించాలని పల్నాడు జిల్లా అధికారులను తెలిపారు.కొన్ని రకాల మద్యం రేట్లు తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రం కంటే తక్కువగా ఉన్నాయని వీటిని రాష్ట్ర సరిహద్దులలో నిల్వలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 1కోటి 91 లక్ష రూపాయలు సీజ్ చేసినట్టు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ కలెక్టర్ దాసరి హరిచందన,పల్నాడు కలెక్టర్ శివ,నల్గొండ ఎస్పి చందనం దీప్తి,అదనపు కలెక్టర్లు,నోడల్ ఆదికారులు పాల్గొన్నారు.

# “కారు”కూతలు మానండి... కళ్ళు తెరిచి చూడండి

**అమ్మ చనిపోయిందని ఆగామంతే... సేవా కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదేలే -ఎమ్మెల్యే బిఎల్ఆర్**



మిర్యాలగూడ, మార్చి 28, ( ప్రజా జ్యోతి ):మండు వేసవిలో చల్లటి నీళ్ళు, మజ్జిగ, పెరుగన్నం తో తాపాన్ని తీర్చిన చేతులు తనవి .... ధాన్యం సకాలంలో అమ్ముడు పోక రోజుల తరబడి రోడ్లపై ఎదురుచూసే వందలాది అన్నదాతల ఆకలి తీర్చేందుకు భోజనం పెట్టిన చేతులు మావి.... ఆడపిల్ల పెళ్లయితుంటే ఆ ఇంటికి పెద్ద బిడ్డ లా శ్రీనివాస కళ్యాణం పేరిట సహాయం చేశాము .... కరోనాతో అల్లాడుతున్న ప్రజలకు స్వస్థత చేకూర్చేందుకు ఆనందయ్య మందు ఉచితంగా పంపిణీ చేసిన చరిత్ర తనది.... కుటుంబం లో మనిషి చనిపోతే ఈశ్వర బంధం అంటూ ఉచితంగా మహాప్రస్థానం కు సాగానంపెందుకు వాహనాన్ని పంపడమే గాక వచ్చిన బంధుమిత్రులకు వందలాదిమందికి భోజనాలు వండి పంపించిన చరిత్ర నా ది.... తన సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తి దాయకంగా ఉన్నాయి.... అలాంటి సామాజికవేత్తగా వున్న తనకు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారు... కానీ మూడునెలలు తిరగకుండానే కొందరు పనిగట్టుకొని తనపై చేస్తున్న దుష్ప్రచారాలకు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దీటుగా బదులిచ్చారు. గురువారం దేవాలయ ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇటీవల తనపై కొందరు పనిగట్టుకుని ఎమ్మెల్యేగా గెలవడం కోసమే సేవా కార్యక్రమాలు చేశారని, గెలిచిన వెంటనే సేవా కార్యక్రమాలు నిలిపివేశారు అంటూ కారు కూతలు కూస్తున్నారని నిజా నిజాలు తెలియకుండా దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచార సమయంలో రెండు రోజుల్లో పోలింగ్ అనగా తన మాతృమూర్తి బత్తుల వెంకట్రావమ్మ మరణించింది అని ఇది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. హిందూ సాంప్రదాయ ప్రకారం సంవత్సరం వరకు మైల ప్రభావం ఉంటుందని పుణ్య కార్యక్రమాలు చేపట్ట వద్దంటూ పండితులు చెప్పిన సలహా మేరకు తాను దూరంగా ఉంటున్నానని అంతేగాని సేవా కార్యక్రమాలలో వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకే రాజకీయాల్లోకి వచ్చాను తప్ప, తన జీవితం సేవా కార్యక్రమాలకే అంకితం చేసేలా పనిచేస్తానని అన్నారు. తన ఎదుగుదలను ఓర్వలేని కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారాలు చేయటం తగదని హితవు పలికారు. తన సమస్య వలన తాను సేవా కార్యక్రమాలకు దూరంగా ఉన్నానని, మరి పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు తనకు పోటీగా సేవా కార్యక్రమాలు ప్రారంభించిన వారు ఎందుకు సేవా కార్యక్రమాలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. చిత్తశుద్ధి లేని వారు తనపై తప్పుడు ప్రచారాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తనకి ఇంకా ఐదేళ్ల పదవీకాలం ఉందని గతంలో ఎన్నడు లేని విధంగా పలు సేవా కార్యక్రమాలతో పాటు, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తప్పుడు ప్రచారాలు చేసే వారికి దీటుగా సమాధానం చెప్పాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి అనుగ్రహముతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**దైవ చింతనతో మానసిక ప్రశాంతత**
**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





కోదాడ టౌన్ మార్చి 28 (ప్రజా జ్యోతి): శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి అనుగ్రహముతో కోదాడ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయ శిలాన్యాసము శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేళ్లచెరువు కోటేశ్వరరావు, పైడిమర్రి వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధు, మునగాల మండల పార్టీ అధ్యక్షులు రమేష్, బిఆర్ఎస్ నాయకులు , భక్తులు, కాలనీ వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ నరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు**
**జిల్లా ఐటీ సెల్ సీఐ లక్ష్మీనారాయణ**



హుజూర్ నగర్,మార్చి 28(ప్రజా జ్యోతి): అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా ఐటీ సెల్ సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు సూర్యపేట జిల్లా ఐటీ సెల్ సీఐ లక్ష్మీనారాయణ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్, రోడ్ సేఫ్టీ, మహిళలపై జరిగే నేరాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాలపై వివరించడం జరిగింది, ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినిలను ఇబ్బంది పెట్టినట్టయితే డయల్ 100 కు కాల్ చేయవచ్చని తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తులకు వివిధ రకాల వాలెట్స్ ద్వారా డబ్బులు పంపకూడదని, ఎవరైనా తొందరపడి గుర్తుతెలియని వ్యక్తులకు డబ్బులు పంపించినట్లయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలిపారని దానితో అట్టి అమౌంటు వెంటనే ఫ్రీజ్ అవుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్ఐ జి ముత్తయ్య, గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎం.డి అబ్దుల్ లతీఫ్ ఏఎస్ఐ రమేష్ పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆర్ జె డి యాదగిరి

మిర్యాలగూడ, మార్చి 28, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి. యాదగిరి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉచ్చుతా సర్వ శిక్ష అభియాన్ పథకం ద్వారా తెలంగాణ లో 16 కళాశాలలో కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒకటిగా నిలిచి ఈ ప్రాజెక్ట్ ను సాధించిందని,కళాశాల అభివృద్ధికోసం కళాశాల అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. ప్రధానమంత్రి ఉచ్చుత సర్వ శిక్ష అభియాన్ పథకం ను సాధించిన కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ కళాశాలఅధ్యాపక, అద్యాపకేతర సిబ్బందికి తగు సూచనలు,సలహాలుఇచ్చారు.



ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది యాదగిరి ని పూలమాలలు ,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉచ్చుత సర్వ శిక్ష అభియాన్ పథకం నోడల్ ఆఫీసర్ ఇ.రామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలి

**సిఐ జి.చరమందరాజు**





గరిడేపల్లి మార్చి 28(ప్రజా జ్యోతి): ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృశ్య గురువారం గరిడేపల్లి మండలం రాయినిగూడెం, వెలిదండ, కొత్తగూడెం, పొనుగోడు గ్రామాలలో కేంద్ర బలగాలు మరియు స్థానిక సిబ్బందితో సీఐ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన అనేక సూచనలు చేశారు. ఎన్నికలకు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అందుకు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అందరూ ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా పాటించాలన్నారు.ప్రజాస్వామ్యంలో చైతన్యంతో ఓటు హక్కు విలువ తెలుసుకొని,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకున్నప్పుడే నిజమైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఈటె సైదులు, ఎస్సై 2 నరేష్,పారామిలటరీ సిబ్బంది,స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# 8 క్వింటల్ అక్రమ పిడియస్ బియ్యం పట్టుబడి



పాలక వీడు, మార్చి 28( ప్రజా జ్యోతి): దామరచర్ల గ్రామానికి చెందిన కందుల సైదిరెడ్డి సూచనల మేరకు పాలకీడు మండలం మహంకాళి గూడెం గ్రామానికి చెందిన నన్నేపంగు మారతమ్మ భర్త ఆనందరావు తక్కువ ధరకు పి డి యస్ బియ్యం ను కొనుగోలు చేసి తన ఇంటిలో పోగుచేసి గురు వారం రోజు సాయంత్రం సమయము లో దామరచర్ల కు చన్నబోయిన చంద్రశేఖర్ టి యస్ 05 ఎఫ్ డి 9138 నంబరు గల ట్రాక్టర్ లో పి డి యస్ బియ్యం ను అక్రమంగా తరలిస్తుండగా లోకసభ ఎన్నికల విధులలో గురు వారం రోజు సాయంత్రం 6 గంటల సమయంలో వాహనాలు తనికీ లో బాగంగా పట్టుబడి చేసి 8 క్వింటాళ్ల పి డి యస్ బియ్యం ను స్వాదీనం చేసి విచారణ చేస్తున్నాని ఎస్ ఐ లక్ష్మి నర్సయ్య తెలిపారు.

# రుణమాఫీకై ఎదురుచూస్తున్న రైతాంగం

**రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి**

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు కోసం రుణమాఫీ కోసం రైతాంగం ఎదురుచూస్తుందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతుబంధు పూర్తిగా అమలు చేయాలన్నారు. లేకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిళ్ళ లింగారెడ్డి విష్ణు మధు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో హేమలత రికార్డు

**ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పోటీ చేసి గెలుపొందిన మహిళగా రికార్డు**
**కోదాడ బార్ అసోసియేషన్ గేమ్స్ సెక్రటరీగా పోలూరి హేమలత**
**కోదాడ బార్ అసోసియేషన్ సెక్రటరీ పోలూరి హేమలతకు అభినందనలు**

కోదాడ టౌన్ మార్చి 28(ప్రజా జ్యోతి): కోదాడ బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో గేమ్స్ సెక్రటరీగా పోలూరి హేమలత విజయం సాధించి రికార్డుకు ఎక్కారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత రెండు దశాబ్దాలుగా ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన మొట్టమొదటి మహిళా న్యాయవాదిగా ఆమే రికార్డు ను సొంతం చేసుకున్నారు. బలహీన వర్గాల నుండి న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ మహిళలకు ఆమె ఆదర్శంగా నిలుస్తున్నారు. న్యాయ వాద వృత్తితోపాటు సంఘంలో నాయకత్వ లక్షణాలతో అంచలంచెలుగా ఎదుగుతున్నారు. గతంలో కోదాడ బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధిగా పనిచేసిన ఆమె ఈసారి ఎన్నికల్లో ఆమె ప్రత్యక్షంగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా పోలూరి హేమలతను సీనియర్ న్యాయవాది సిల్వేరు వెంకటేశ్వర్లు, తదితరులు అభినందించారు





## దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ,మార్చి 28, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో ప్రకాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన అమ్మవార్ల (మహాకాళి,మహాలక్ష్మి,సరస్వతి,కనకదుర్గ )దేవాలయాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్.బి. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ నల్లమోతు సిద్దార్థ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, కౌన్సిలర్ అయిన వెంకన్న, టి శేఖర్, భావాండ్ల పాండు, కోలా నాగరాజు, సత్యం, ఆంజనేయులు, దేశి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



తిరుమలగిరి మార్చి 28 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం పరిధిలోని వెలిశాల గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ పిలుపుమేరకు పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రచార కమిటీ సభ్యులు మండల కోఆర్డినేటర్ పేరాల శ్రీనివాస్ మహరాజ్ పాల్గొని మొట్టమొదటి సభ్యత్వాన్ని బరపటి శ్రీనివాస్ మహారాజుకు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా పీడిత ప్రజల విముక్తి ప్రదాతల జన్మదిన ఉత్సవాలు, ధర్మసమాజ్ పార్టీ మొదటి ప్లీనరీ సమావేశాలు, ప్రతి గ్రామంలో నిర్వహించి, మండల కేంద్రంలో అధిక సంఖ్యలో నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏపూరి అవిలయ్య, గాజె సందీప్, హేమాండల ప్రశాంత్, బరపటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ దరఖాస్తు ఫీజు తగ్గించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తాం

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్**



మిర్యాలగూడ,మార్చి 28,(ప్రజాజ్యోతి): టెట్ దరఖాస్తు ఫీజు ని తగ్గించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం పట్టణంలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టెట్ దరఖాస్తు ఫీజులు పెంచడం ప్రభుత్వానికి సరైనది కాదని, గత ప్రభుత్వం చేసిన తప్పులను మళ్ళీ ఈ ప్రభుత్వం చేయవద్దు అని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడిందని దానికి తగిన మూల్యం చెల్లించిందని ఆయనన్నారు. ఈ ప్రభుత్వం అధికారం రాకముందు యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను ఆశల మత్తులో ఉంచిందని, ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరిస్తుందని పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.గతంలో టెట్ పరీక్షకు సంబంధించి దరఖాస్తు ఫీజు 300 రూపాయలు ఉండేదని ఇప్పుడు దాన్ని ఒక పరీక్షకు 1000 రూపాయలు చేశారని రెండు పరీక్షలు కలిపి రూ 2000 అవుతుందని, ఫీజు కట్టడం నిరుద్యోగులకు భారంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం దరఖాస్తు ఫీజులు గత ప్రభుత్వం కంటే తగ్గించాలని లేనిపక్షంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.నిర్వహణ సెంటర్లు కూడా పెంచాలని ప్రతి జిల్లాకు కనీసం ఒక సెంటర్ ఇవ్వాలని 33 జిల్లాలకు 33 సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా జి.రామకృష్ణారెడ్డి,ఎస్ వేలాద్రి





మిర్యాలగూడ, మార్చి 28, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి. రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. వేలాద్రి, సంయుక్త కార్యదర్శి- 2గా మొదాల మల్లేష్ లు గెలుపొందారు. స్థానిక కోర్టు సముదాయంలోని బార్ అసోసియేషన్ భవనంలో ఎన్నికల అధికారులు ఏచూరి శ్రీనివాస్,రెడ్డిపల్లి సైదులు ఆధ్వర్యంలో గురువారం పోలింగ్ నిర్వహించారు. సుమారు 132 మంది న్యాయవాదులు సభ్యులుగా అసోసియేషన్ లో 125 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. నామినేషన్ ల సమయంలో ఒకటవ , రెండవ ఉపాధ్యక్ష, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి -1పదవులకు ఒకొక్క నామినేషన్ రావడం, కొంతమంది ఉపసంహరించు కోవడంతో ఆ పదవులు గతంలోని ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్ష, కార్యదర్శులు, రెండవ సంయుక్త కార్యదర్శి పదవులకే పోలింగ్ జరిగింది.గెలుపొందిన వారికి న్యాయమూర్తులు, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా,మార్చి28(ప్రజాజ్యోతి) : అనుముల మండల పరిధిలోని పేరూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అంగన్వాడి సెంటర్ లో స్వపరిపాల దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్వపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వివిధ వేషాదారులు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేసే వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపయోగపడతాయన్నారు. స్వపరిపాలన దినోత్సవం లాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత,వనజ కుమారి,సోని, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి ఓటమి తప్పదు

**సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు.**

ఆలేరు, మార్చి 28, (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి ఓటమి తప్పదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం పార్టీ తరఫున పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యమాలను



సృష్టిస్తూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుందని భారత రాజ్యాంగంలో మార్పులు తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని, దేశంలో అన్ని రాష్ట్రాలలో బిజెపియేతర ప్రభుత్వాలను పడగొడుతూ, దొడ్డి దారిన తమకు అనుకూలంగా ప్రభుత్వాలను నడిపిస్తుందని అన్నారు. మూడోసారి బిజెపి గనుక అధికారంలోకి వస్తే దేశ స్వరూపాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తుందని, దానిని అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాసశక్తుల కృషి చేస్తుందని, అందులో భాగంగానే సిపిఎం పార్టీ ఎంపి స్థానాలకు పోటీ చేస్తున్నదని అన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో ప్రజలు ఓటు వేసి గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, ఎంపి ఇక్బాల్, మొరిగాడి రమేష్, చెన్న రాజేష్ తదితరులున్నారు.

## రైతులను ఆదుకోకపోతే ఉద్యమిస్తాం

**నకిరేకల్( మాజీ) శాసనసభ్యులు రుమర్తి లింగయ్య**



నార్కట్ పల్లి మార్చి 28( ప్రజా జ్యోతి) రైతులకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, రైతాంగాన్ని చిన్నచూపు చూస్తుందని నకిరేకల్ ( మాజీ) శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతోమాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత పదిహేళ్లుగా పంటలు సాగు చేసుకున్న ఎన్నడు సాగునీరు లేక పంటలు ఎండి పోలేదని, ఈ ఏడాది పంట చేతికందే దశలో నీళ్లు లేక పశువులను మేపుతున్నామని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతులకు ఎకరానికి పెట్టుబడి కోసం రూపాయలు 30 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయామని, తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల పక్షాన వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జున్రెడ్డి, స్థానిక ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, మేక వెంకట్ రెడ్డి, కొత్త నరసింహ యాదవ్, దుబ్బాక శ్రీధర్, జంగిలి మల్లేష్, యానాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ దిన దినాభివృద్ధి

**బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం మరణించిన 3 ఖాతాదారులకు 3 లక్షలు అందజేత**





భూదాన్ పోచంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి): పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 48వ సర్వ సర్వసభ్య సమావేశం బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం అధ్యక్షతన గురువారం రోజున పట్టణ కేంద్రంలోని టైం అండ్ టై హౌస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ మొత్తం డిపాజిట్ 197.87 కోట్లు బ్యాంక్ అందించిన ఋణాలు 109.71 కోట్లుగా ఉందని పోచంపల్లి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ దిన దినాభివృద్ధి చెందుతునదాని అన్నారు. బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంక్ ప్రస్తుతం 9 బ్రాంచ్లు కలవని తెలుపుతూ ఖాతాదారులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఇటీవల మరణించిన ఖాతాదారులు బత్తుల యాదమ్మ కొండమడుగు శివ పర్వతం మహేష్ కుటుంబ సభ్యులకు ఒకొకరికి లక్ష చొప్పున న్యూ ఇండియా ఇన్సూరెన్స్ సౌజన్యముతో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేపల్లి రమేష్ డైరెక్టర్లు సీత దామోదర్ భోగ విజయ్ కుమార్ చెక్క కృష్ణ పున్న లక్ష్మీనారాయణ కొండమడుగు ఎల్లస్వామి కడవేరు కవిత పిల్లలమర్రి అర్చన రాపోలు వేణు బిట్టు భాస్కర్ మాజీ చైర్మన్ కర్నాటి పాండు టై అండ్ డై అధ్యక్షుడు భారత లవకుమార్ కర్నాటి బాలరాజు బ్యాంక్ మేనేజర్లు ఖాతాదారులు సిబ్బంది పాల్గొన్నారు.




# రామచంద్ర రెడ్డి లేని లోటు కుటుంబానికి తీరని లోటు

**మృతి దేహానికి పూలమాలు వేస్తున్న జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య**



పెన్ పహాడ్ మండలం మార్చి 28(ప్రజా జ్యోతి): నారాయణ రామచంద్రారెడ్డి లేని లోటు కుటుంబానికి తీరని లోటు అని జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు గురువారం మండల పరిధిలోని పొట్లపహాడు గ్రామానికి చెందిన నారాయణ రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన మృత దేహం పై పూలమాలు వేసి కుటుంబానికి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ఉద్యమంలో పనిచేసి బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలల నే నినాదంతో అనేకమైన కార్యక్రమాలు చేపట్టిన వారు, చట్టాలపై గ్రామ గ్రామాన తిరిగి ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మేమున్నామంటూ పారా లీగల్ వాలంటర్ నేనున్నానంటూ పని చేశారు. వయోవృద్ధులకు ఆసరాగా నిలిచి వయోవృద్ధుల హక్కుల కోసం పనిచేస్తున్న మహనీయుడు రామచంద్రారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, సీఆర్పీఎఫ్ జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సిఆర్పిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గుద్దేటి వెంకన్న సిఆర్పిఎఫ్ మండల కన్వీనర్ వరకాల అంజయ్య, సీనియర్ సిటిజన్ మండల ఉపాధ్యక్షులు గజ్జెల ధర్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రావు మామిడి మైసయ్య ఒగ్గు సోమన్న, నాయకులు సుధీర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, జగన్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి మార్చి 28 (ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మంత్రియ తండకి చెందిన రామావత్ వాచ్య- నాజీ కుమారులు కుమార్ -సందు ల ,ఎన్ ఎస్‌యుఐ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు నేనావత్ కుమార్ నాయక్ ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదుగుల యాదగిరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, రామవత్ రమేష్,వస్కుల శ్రీను, బిచ్య నాయక్,పాండు నాయక్,యాదయ్య , నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ వివాదం

**అధికారుల చుట్టూ ముట్టడి చేసిన చీదేళ్ల ప్రజలు**





పెన్ పహాడ్ ప్రతినిధి మార్చి 28(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ 125 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి పంపకం విషయంలో నిర్లక్ష్యం చేసింది. కలెక్టర్ ఆదేశానుసారం గత కొద్దినెలల క్రితం పెన్ పహాడ్ రైతువేదిక లో డ్రా పద్దతిలో ఎంపిక చేశారు.అయిననేటి వరకు అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో గురువారం రోజున గ్రామ ప్రజలు ఇండ్లు లేని నిరుపేదలు ఆక్రమించుకొని నివాసం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న పెన్ పహాడ్ తాసిల్దార్ మండడి మహేందర్ రెడ్డి ఎన్నికల కోడ్ ఉన్నందున డబల్ బెడ్ రూమ్ లలో ఇప్పుడు ఉండకూడదని సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్యను చీదెళ్ళ గ్రామానికి పంపగా డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉన్న మహిళలు సదరు అధికారిని చుట్టు ముట్టడి చేసి ఘోరవ్ చేసి వెనక్కి పంపినారు.ఇట్టి విషయాన్ని చారవాణి ద్వారా ఆర్ఐ తాసిల్దార్ కు తెలియపరచగా డబల్ బెడ్ రూమ్ లో నివాసము ఉన్న వారందరూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించాలని తెలియపరిచినారు. ఆర్ ఐ సుందరి మట్టయ్య ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకోకూడదని మంత్రిచే కొద్ది రోజుల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభిస్తామని గ్రామ ప్రజలకు చెప్పిన వినకపోవడంతో సదరు అధికారి వెనుదిరిగినారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణ రామచంద్రారెడ్డి రెడ్డి మృతి బాధాకరం



మోతె మార్చి 28 (ప్రజాజ్యోతి): నారాయణ రామ చంద్రారెడ్డి మృతి బాధాకరమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు బొడ్డు సాలయ్య అన్నారు. గురువారం పెన్ పహాడ్ మండల పరిధిలోని పొట్లపాడు తన స్వగ్రామంలో అనారోగ్యంతో మరణించారు. అయన వారు ట్లా డు తూ.... సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షుడిగా, బాలల కుల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ మెంబర్గా పనిచేస్తూ పిల్లలకి ఎంత సేవాలాందించావారని,బాలల హక్కులపై ఆయన కృషి మరువలేనిది ఎక్కడ అన్యాయం జరిగిన వెంటనే ముందస్తు వారి హక్కుల కోసం నిరంతరం మాట్లాడేవాడని కొని ఆడారు. రామచంద్ర రెడ్డి లేకపోవడం బాలల హక్కుల పరిరక్షణకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. బాల కార్మికులు లేని సమాజంలో పిల్లలను బడిలో చేర్పించి పిల్లలందరూ బడిలోనే ఉండాలని వారి కలను నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు,జిల్లా కమిటీలు సభ్యులు, పల్లెల రామ లక్ష్మణ్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళి కి 25.000ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి అనిల్

భువనగిరి మార్చ్ 28 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని అర్బన్,కాలనీ 1వ వార్డ్ కి చెందిన,తనకు వ్యక్తిగత సహచరుడిగా,ఉండే సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరవెల్లి,సంతోష్ చారి ప్రథమ కుమార్తె వీరవెల్లి సుష్మ పెళ్లి లో,హాజరై నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసి పెళ్లి కూతురికి 25.000రూపాయలు,ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ,నూతన వధూవరులు,నిండు నూరేళ్ళ చల్లగా బ్రతకాలని,వారి దాంపత్య జీవితం సంతోషంగా ఉండాలని భగవంతుడిని కోరుతున్నానని అన్నారు. అలాగే,ఎవ్వరికి ఆపద వచ్చిన మంచికి చెడుకు వారికి తనకు, తోచిన సహాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో సతీష్ కుమార్,పత్తి రమేష్ అభినేయ,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వాల్టా చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న బందెల సుభాష్

ఆలేరు, మార్చి 28, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో పలు గ్రామాలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని దీంతో మండలంలో కరువు పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని, వాల్టా చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కొందరు అక్రమార్కులు ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని పెద్దవాగులో నిత్యం ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఇదంతా అధికారుల కనుసన్నలలోనే జరుగుతున్నదని, ఈ విషయము గురించి అధికారులకు విన్నవించిన, ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మండలంలో కొన్ని ప్రాంతాలలో సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదని, అక్రమ ఇసుక రవాణాతో భూగర్భ జలాల మట్టం పడిపోయి పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగితే, కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్ర తెలంగాణలో బి ఆర్ ఎస్ పాలనలో ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని అన్నారు. సాగునీరు తెస్తామని పదేళ్లు పాలన చేసిన ఎమ్మెల్యే మాటలు వాస్తవ రూపం దాల్చలేదని అన్నారు. సాగునీరు లేక భూగర్భ జలాలు అందక రైతులు ఉపాధి కోసం పట్టణాలకు కూలీ పనిలో కోసం వెళ్తున్నారని, అప్పులు కొట్టలేని రైతులు భూములను అమ్ముకొని నష్టపోయారని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు కురిసిన అక్రమ ఇసుక రవాణా తో ప్రస్తుతం వాగులు ఎండిపోయాయని అన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని గతంలో తాసిల్దార్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో అక్రమ ఇసుక రవాణా అడ్డు లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోకపోతే రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు నంద గంగేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంతు, ప్రధాన కార్యదర్శులు కళ్లెం రాజు, వడ్డేమాన్ నరేందర్, మునిగంటి సదానందం, చింత కింది భాస్కర్ తదితరులు ఉన్నారు.



## వీధి వ్యాపారులు ఫుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు తప్పవు

ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

కోదాడ ప్రధాన రహదారిపై ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు

కోదాడ టౌన్ మార్చి 28 ( ప్రజాజ్యోతి): వీధి వ్యాపారులు ఫుట్ పాత్ ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం అన్నారు గురువారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఫుట్పాత్ ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించి మాట్లాడారు. జీవనం గడిపేందుకు వ్యాపారాలు చేసుకోవాలి కానీ రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని వ్యాపారులకు సూచించారు. నడక రహదారిని ఆక్రమించడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ పోలీస్ ఈ చర్యలు చేపట్టిందన్నారు. పోలీసులకు వీధి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కొంగర వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం సిబ్బంది పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన :మాజీ ఎమ్మెల్యే బొల్లం



మోతె మార్చి 28( ప్రజా జ్యోతి ): మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన కాంపాటి కృష్ణయ్య కుమారుడు వివాహ వేడుకల్లో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, మిక్కిలినేని సతీష్, సిరికొండ ఎంపీటీసీ కాంపాటి వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

పెన్ పహాడ్ మండలం మార్చి 28(ప్రజా జ్యోతి): పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులు విస్తృతంగా నడుస్తున్నాయని ఈ మార్చిలోనే సుమారు 4%శీ% డిగ్రీల ఎండ నమోదు అవుతున్న నేపథ్యంలో ఉపాధి కూలీలకు తాగునీరు టెంట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ లు అందుబాటులో ఉంచాలని గర్భిణీలకు వికలాంగులకు వారు చేయగలిగిన పనులు మాత్రమే చూపించాలని ఆయన అధికారులను కోరారు. ఉపాధి కూలీలతో ఉదయం ఏడు గంటల నుంచి పదిన్నర గంటల వరకు మాత్రమే పనిచేయించాలని 10:30 తర్వాత విపరీతంగా ఎండ ఉన్నందువల్ల ఉపాధి కూలీలకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నదని ఉపాధి కూలీలకు గ్రామం నుంచి పని ప్రదేశ%శీ% వరకు రవాణా సౌకర్యం కల్పించాలని పనికి ముందు ఫోటో అప్లోడ్ ఆ తర్వాత పని అయిపోయాక ఫోటో అప్లోడ్ చేసే విధానానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఉపాధి కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత వైఖరిని అవలంబిస్తోందని తమ వ్యవసాయ కార్మిక సంఘం అట్టి వైఖరిని తీవ్రంగా ఖండిస్తుందని, ప్రతి ఉపాధి కూలీకి కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయల వేతనం చెల్లించాలని ఈ సంవత్సరం వర్షాలు లేనందున భూములు గట్టిపడి ఉపాధి కూలీలు పనిచేయడం కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

ఉపాధి కూలీలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల ఏక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన ఎస్ ఆర్ కె మూర్తి

59 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం.

పటాకులు కాల్చి హర్షం వ్యక్తం చేసిన న్యాయవాదులు

కోదాడ టౌన్ మార్చి 28( ప్రజా జ్యోతి): కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా సీనియర్ న్యాయవాది శ్రీనివాసుల రాధాకృష్ణ మూర్తి (ఎస్ ఆర్ కె మూర్తి ) ఎన్నికయ్యారు. గురువారం కోదాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో ఆయన 59 ఓట్ల మెజారిటీతో నాళం రాజన్న పై విజయం సాధించారు. మొత్తం 106 ఓట్లు పోల్ కాగా అందులో ఒక ఓటు చెల్లలేదు. ఎస్ ఆర్ కె మూర్తి కి 82 ఓట్లు రాగా రాజన్నకు 23 వోట్లు వచ్చాయి. అదే విధంగా క్రీడా కార్యదర్శిగా పోలురి హేమలత 18 ఓట్ల మెజారిటీ తో, 1వ కార్యవర్గ సభ్యుడు గా దొడ్డ శ్రీధర్ 8 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వెజెల్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీ పాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున రావు లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎస్ ఆర్ కె మూర్తి విజయం సాధించడం తో న్యాయవాదులు తమ అభిందనలు తెలిపారు. బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

### నూతన కార్యవర్గం....

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షుడిగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శి గా సరికొండ హనుమంత్ రాజు, కోశాధికారిగా కోడూరు వెంకటేశ్వర రావు, గ్రంధాలయ కార్యదర్శి గా మందా వెంకటేశ్వర్లు, క్రీడా కార్యదర్శిగా పోలూరి హేమలత, మహిళా ప్రతినిధిగా ఓరుగంటి ధనలక్ష్మి, కార్యవర్గ సభ్యులు గా దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, షేక్ నాగుల పాషా లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దేవబత్తిని నాగార్జున రావు, మేకల వెంకట్రావు, ఎలక సుధాకర్ రెడ్డి , పాలేటి నాగేశ్వర రావు, రామిశెట్టి

# వృధా అవుతున్న మిషన్ భగీరథ నీళ్లు



పాలక వీడు, మార్చి 28(ప్రజా జ్యోతి ): ఒకప్రక్క త్రాగు నీటి సమస్యతో గ్రామాలు అల్లాడిపోతుంటే మరోప్రక్క నీరు ఉన్న సరైన రీతిలో ఉపయోగించుకోలేక వృధాగా పోతున్నాయి. అధికారులు పర్యవేక్షణ లేక ప్రత్యేక పాలకుల నిర్లక్ష్యం గ్రామాల్లో స్పష్టంగా కనపడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రాష్ట్రంలో ప్రజలకు ఏర్పడుతున్న త్రాగు నీటి సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం ను ప్రారంభించింది దిని ద్వారా ప్రతి ఇంటి కి మంచినీటిని సరఫరా చేసేందుకు పథకాన్ని అమలు పరుస్తోంది కానీ ప్రస్తుతం పైప్ లైన్ పలిగి నీరు వృధాగా పోతున్నా పట్టించుకునే వారే లేరు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటి కి మంచినీటిని సరఫరా చేసేందుకు పథకాన్ని ప్రవేశ పెడితే అధికారుల పట్టించుకోక ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కరని ప్రజలు గుస గుస లాడుతున్నాయి వివరాల్లోకి వెళితే

పాలక వీడు మండలం కోమటి కుంట గ్రామం ప్రాథమిక పాఠశాల లో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్ నుండి వృధాగా నీళ్లు గత కొన్ని రోజులుగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలే వేసవి కాలం కావడం మరో ప్రక్క త్రాగు నీటి ఎద్దడి ఏర్పడిన అధికారులు నీటి వృధా చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతోందని, ఇకనైనా నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ప్రారంభం



**సోషల్ మీడియా ప్రచారంపై నిఘా పెంచాలి.**
**సోషల్ మీడియా ముందస్తు అనుమతులు తప్పని సరి**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 28(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు,వార్తలపై గట్టి నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి,లెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.గురువారం కలెక్టరేట్ నందు సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,ఇన్ స్టాగామ్,వాట్సప్,యూ ట్యూబ్,ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఎక్కువగా వస్తున్నందున ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా సోషల్ మీడియా ఐటమ్స్ పై ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.తదుపరి ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు.ఫిర్యాదుల కేంద్రం నుంచి యంత్రాంగం ఇం టర్నెట్ బేస్డ్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచారాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరిం చారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలనలో తీసుకొని చర్యలు తీసు కుంటామని తెలిపారు.తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సి.ఇ.ఓ అప్పారావు,డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్,డి.ఈ మల్లేశం, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,సోషల్ మీడియా ట్రాకింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో మండల సమగ్రాభివృద్ధి



గరిడేపల్లి మార్చి 28(ప్రజా జ్యోతి): భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ సహకారం తో మండల సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన సర్వ సభ్య సమావేశం లో ఆమె మాట్లాడుతూ జిల్లా మంత్రి సహకారం తో మండలం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని, మండలం అభివృద్ధి కొరకు రూ. 26.8 కోట్లతో మండలంలోని లింక్ రోడ్ల నిర్మాణం కొరకు మంజూరు చేసిందని అన్నారు.రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగు నీటి అవసరాల కొరకు రూ. 80లక్షల నిధులు మంజూరు చేశారని అన్నారు.మండలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తామని,భూగర్భ జలాలు అడగంటినందున గ్రౌండ్ వాటర్ లెవల్ కొరకు హైదరాబాద్ నుంచి సర్వే టీం వస్తుందని,వారు సర్వే చేసిన తర్వాత అన్ని గ్రామాల్లో బోర్లు వేస్తామని అన్నారు.నూతన రేషన్ కార్డుల జారీ విషయమై కొందరు ఎంపీటీసీ లో ప్రస్తావించగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలు లో ఉందని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డు లను ప్రభుత్వం జారీ చేయనుందని తెలిపారు.సంఘ బంధం విఓఏ లలో కొందరు బ్యాంకు లో డబ్బు జమ చేయడానికి ఇస్తే వారు బ్యాంకులో డబ్బులను జమ చేయడం లేదని, మరికొందరు విఓఏ లు ఐతే బ్యాంకు నుండి ఋణాలు ఇప్పించిన తర్వాత ఒక్కొక్క గ్రూప్ నుంచి 1000-3000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని పలువురు ఎంపీటీసీ లు ఆరోపణలు చేశారు. అంతే కాకుండా కొన్ని సంఘాలకు మాత్రమే వడ్డీ మాఫీ జరిగిందని, మరికొన్ని సంఘాలకు వడ్డీమాఫీ జరగలేదని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల ఎంపీటీసీలు పరమేష్, సందీప్, ఇసాక్, మేకల స్రవంతి శోభన్ బాబు,సర్వారం పాక్స్ చైర్మన్ వీరారెడ్డి శంబిరెడ్డి, ఎంపీడీఓ వనజ,ఎంపీవో మౌలానా, గ్రామ కార్యదర్శులు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



తిరుమలగిరి మార్చి 28 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు అంబేద్కర్ నగర్ చెందిన పెరుమళ్ళ అనంతరావు మరియు వనగండ్ల సోమయ్య ఈటీవీలో మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన



ఎమ్మెల్యే మందుల సామేలు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ కౌన్సిలర్ భాస్కర్ సుంకర జనార్దన్ పతేపురం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజపేట మండలంలో ఎంబిబిఎస్‌లో ఉత్తీర్ణులైన ముగ్గురు ఆణిముత్యాలు



రాజాపేట, మార్చి 28 (ప్రజాజ్యోతి): రాజపేట మండ లంలో ముగ్గురు ఎంబిబిఎస్ లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యా రు. దూది వెంకటాపురం గ్రామా నికి చెందిన గుడిశెల లక్ష్మణ్, అండాలు కూతురు అయిన గోడి శేలవందన, రాజపేట మండల కేంద్రానికి చెందిన చాట్లపల్లి సిద్ధు, సునీతా కుమార్తె అయిన చాట్లపల్లి అమూల్యలు ఎంబిబి ఎస్ లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా తాను ఖమ్మంలోని మమత కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అదేవిధంగా గోధుమ కుంట గ్రామానికి చెందిన శీలం సౌమ్య కరీంనగర్ లోని ప్రతిమ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యని అభ్యసించారు. వీరిని రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషను అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో శాలువా లతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో మిగతా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

**గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మోడల్ పోలింగ్ సందర్శించిన కలెక్టర్ వెంకట్రావ్**



గరిడేపల్లి,మార్చి 28 (ప్రజా జ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాల యంలో మోడల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సజా వుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఎన్నికల నియమావళి సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల నియమావళి ఎవరు అతిక్రమించిన చట్టపరమైన చర్యలుంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో వనజ,ఎంపీవో మౌలానా, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఆర్ఐ రాము,తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట మండలంలో నెలరోజుల ముందే
# ప్రారంభమైన తాగునీటి సమస్య

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిష్కారంకై తొమ్మిది గ్రామాలకు 23 లక్షల రూపాయలు మంజూరి**




రాజపేట, మార్చి 28 (ప్రజా జ్యోతి) : రాజపేట మండలంలో సగం గ్రామాలలో తాగునీటి సమస్య నెలరోజుల ముందే ప్రారంభం కావడంతో ముందస్తుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 23 లక్షల రూపాయలు మంజూరు చేసి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రాజపేట మండలానికి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటిలో 40% తగ్గించడంతో ఒకింత సమస్య నెలకొంది. మండలంలోని కొత్తజాల, మల్ల గూడెం, పాముకుంట, పుట్టగూడెం, జాల, నరసాపురం, బొందుగుల, బసంతాపురం, చల్లూరు గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తగా ఎంపీఓ దినకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బి. వెంకటరమణ నివేదికను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా ఆయా గ్రామాలకు నేటి సమస్య పరిష్కారం కోసం అవసరమయ్యే 23 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేశారు. కొత్తజాల లో 3 లక్షల రూపాయలతో, బోర్వెల్ పంపుసెట్ పైప్ లైన్ ఏర్పాటు చేయగా, మల్ల గూడెం లో 3 లక్షల 10 రూపాయలతో బోర్వెల్ పంప్ సెట్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. పాముకుంట గ్రామాల్లో 2,50,000తో పంపుసెట్ పైప్ లైన్ ఏర్పాటు చేయగా, పుట్టగూడెం గ్రామంలో 3 లక్షల రూపాయలతో బోర్వెల్ పంప్ సెట్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. జాల గ్రామంలో 2.70 లక్షలు రూపాయలతో పంపుసెట్ పైప్ లైన్ మరియు నరసాపురం గ్రామంలో 2 లక్షల 90 వేల రూపాయలతో బోర్వెల్ పంప్ సెట్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. బొందుగుల గ్రామంలో 2 లక్షల రూపాయలతో పంపుసెట్ పైప్ లైన్ నిర్మించగా బసంతాపురం గ్రామంలో 1,50,000 రూపాయలతో పైప్ లైన్ ఏర్పాటు చేశారు. చల్లూరు గ్రామంలో 2 లక్షల రూపాయలతో పైప్ లైన్ ఏర్పాటు చేయగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రస్తుతం తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని మండలంలోని అన్ని గ్రామాలకు 21 ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా 117. 718 కిలోమీటర్లు పైప్ లైన్ వేసి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 23 గ్రామపంచాయతీలు ఉండగా పది రోజులకోసారి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ చేస్తున్నట్లు ఎంపీవో దినకర్ చెప్పారు. తాగునీటి సమస్య ఏర్పడినట్లయితే సంబంధిత ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెంటనే తెలియజేస్తే నివారణ చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. మరో ఏడు బోర్లను ఫ్లషింగ్ చేసి ప్రజలకు నీళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారం కోసం అవసరమైతే సమీప రైతుల వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేందుకు కలెక్టర్ అనుమతి కూడా కోరనున్నట్లు దినకర్ చెప్పారు. ప్రస్తుతం 600 ఫీట్ల లోతులో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని సాగునీటికి ఒకింత సమస్య ఉన్నట్లు మండల ప్రజలు, రైతులు చెబుతున్నారు.



# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్‌గా ఘన విజయం సాధించిన న్యాయవాది కలకుంట్ల జయ



భువనగిరి,మార్చ్ 28 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని,కోర్టులో గురువారం జరిగిన,బార్ అసోసియేషన్ ఎన్నికల్లో,వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసిన,ప్రముఖ మహిళా న్యాయవాది,కలకుంట్ల జయ తన సమీప,అభ్యర్థి న్యాయవాది,జగన్మోహన్ రెడ్డి పై 4ఓట్ల తేడాతో గెలిచింది.

ఈ సందర్భంగా తోటి న్యాయవాదులు, మాట్లాడుతూ ఒక దళిత మహిళా, న్యాయ వాదిగా గత కొద్ది,సంవత్స రాలనుండి నుండి భువనగిరి, జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు,నిర్వహిస్తూ,మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిం చుకుందని అన్నారు.అలాగే తన భర్త చనిపోయిన కూడ ఎంతో ధైర్యవంతంగా ముందుకు,సాగి ఇటు న్యాయ వాదిగా కక్షిదారులకు న్యాయం చేస్తూ తన కుటుంబ భారాన్ని మోసిందని అటువంటి దళిత బిడ్డ నేడు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా గెలవడం సంతోషకరమైన విషయమని అన్నారు.

అలాగే వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన న్యాయవాది కలకుంట్ల జయ మాట్లాడుతూ నా పై నమ్మకం తో గెలిపించిన తన తోటి న్యాయ వాదులకు ధన్యవాదములు తెలుపుతూ న్యాయవాదులు ఎదురు కుంటున్న సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని హామీ ఇచ్చింది.దీనితో తోటి న్యాయ వాదులు హర్షం వ్యక్తం చేసారు.

# శ్రీను నాయక్ మృతి బాధాకరం

**మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**

హాలియా,మార్చి28(ప్రజా జ్యోతి) : అనుముల మండల పరిధిలోని అల్వాల ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీను నాయక్ గురువారం అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మృతుని కుటుంబానికి విచ్చేసి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యుల్ని పరమార్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.శ్రీను నాయక్ మృతి చాలా బాధాకరమని అన్నారు.మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్,నేర్మేట వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

